విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 19 డిసెంబరు, 2025 4 పేజీలు

5వవార్డులో ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 5 వ వార్డు లో నిర్వహించినటువంటి "ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి, రోడ్లు, డ్రైనేజీ,పింఛన్ల మంజూరు, ఇళ్ల స్థలాలు, అర్జీలను, స్వీకరించారు. ప్రతి వార్డులో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని,కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు.ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు అందరూ కూడా ప్రజలకు అందు బాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, పరిష్కరించాలని చైర్పర్సన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్ , ఎరుటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి,క్లస్టర్ ఇన్చార్జిలు, రామానాయుడు, టిడిపి నాయ కులు ఎం. వి.శేషయ్య, టిడిపి,బిజెపి,జనసేన, నాయకులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాబివృద్ధికి నిధులు కేటాయించాలి

మంత్రి రాం ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వినతి.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కోవూరు నియోజకవర్గంలో మినీ స్టేడియంలు, ఆట స్థలాలు నిర్మించి క్రీడా అభివృద్ధికి సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కోవూరు నియోజకవర్గంలో క్రీడా రంగ పురోగతి మరియు క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యకలాపాల గురించి చర్చించారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి గతంలో మంజూరై అసంపూర్తిగా వున్న విడవలూరులో 50 లక్షలతో చేపట్టిన ఎన్.టి.ఆర్ క్రీడా వికాస కేంద్రం మరియు 20 లక్షలతో కొడవలూరులోని గిరిజన గురుకుల పాఠశాలలో స్టేడియం, ఆట స్థలాల నిర్మాణంలో జరుతున్న జాప్యాన్ని ఆమె మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ఈ ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినతిపత్రం

ఎంపీ వేమిరెడ్డి కృషితో జిల్లాకు 10 టవర్స్ మంజూరు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో నెల్లూరు జిల్లాకు కొత్తగా 10 బిఎస్ఎన్ ఎల్ 4జి టవర్స్ మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలిచ్చారు.ఇటీవల నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని కారణంగా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం మొబైల్ సేవలు అందుబాటులో లేవని కేంద్ర టెలికాం, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. టవర్స్ ఏర్పాటుతో ఇ-గవర్నమెంట్ సేవల పంపిణీ, ఆన్‌లైన్ విద్య, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక చేరిక, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు, మొబైల్ కనెక్టివిటీపై ఆధారపడిన ఇతర ముఖ్యమైన సేవలను మెరుగుపరచవచ్చని వివరించారు. టవర్ల పరిధిలో లేని గ్రామాల్లో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు జిల్లాలో కొత్తగా 10 టవర్లను సంబంధిత శాఖ మంజూరు చేసింది.ఆత్మకూరు నియోజక వర్గంలోని అనుమసముద్రంపేట మండలం చౌట భీమవరం, అనంతసాగరం మండలం వరికుంటపాడు, మర్రిపాడు మండలం చిలకపాడులో టవర్ మంజూరు అయ్యింది కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని ప్రముఖ దేవాలయం మాలకొండ కు టవర్ మంజూరు చేశారు.కావలి నియోజకవర్గం దగదర్తి మండలం దుండిగం గ్రామానికి టవర్ మంజూరు అయ్యింది.ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం మహమ్మదపురం, విరువూరు, సీతారామపురం మండలం వేంపల్లి తోక, కొండాపురం మండలం వెలిగండ్ల, దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామాలకు టవర్స్ మంజూరు చేశారు.టవర్స్ మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు, స్తానిక ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికృషితో తమకు ఇక నెట్వర్క్ సమస్యలు తొలగనున్నాయనిహర్షం వెలిబుచ్చుతున్నారు.

పి పి పి రద్దు కోసం జైలుకైనా సిద్ధం

జంగాల అజయ్ కుమార్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరించాలని నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం నెల్లూరులోని గాంధీ బొమ్మ వద్ద నెల్లూరు జిల్లా భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందుచంద్రబాబునాయుడు, లోకేష్ లు విద్య వైద్యాన్ని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అందజేయాలని అందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని ప్రచారం చేసిన వీళ్లు అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి మెడికల్ కళాశాలలో పి పి పేరుతో ప్రైవేటీకరణ కార్పొరే ట్ చేయాలని కార్పొరేటర్లకు దారాదత్తం చేయడం వల్ల భవిష్యత్తులో సామాన్య మధ్య తరగతి ప్రజలు తమ పిల్లలను వైద్య కోర్సులో చదివించేందుకు అవకాశం లేకుండా పోతుందని దీనితో వైద్యం కూడా ప్రభుత్వ పరిధిలో కాకుండా పూర్తిగా ప్రైవేటు పరం అయిపోయి మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజానీకం పూర్తిగా వైద్య సేవలు అందుకునే పరిస్థితి లేకుండా పోతుందని దీనిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కనుక వెంటనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం యొక్క చెప్పుడు మాటలు వినకుండా వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని ఆలోచన విరమించుకోవాలని అలా కాళీ పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో "పి పి పి రద్దు కోసం జైలు కైనా సిద్ధం" అని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 107,108 లా పై మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నాటి ప్రభుత్వం పై ఎంతో ఘాటుగా విమర్శన చేస్తూ తమ ప్రభుత్వం రాగానే ఆ జీవోలను రద్దు చేస్తామని చెప్పి నేటికీ దాదాపు రెండు అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అవుతున్న ఆ జీవోలను కొనసాగిస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం విద్య పై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని అజయ్ కుమార్ విమర్శించారు. ఈ పి పి పి విధానం వలన ప్రభుత్వ వైద్య శాలలలో ఉద్యోగ భద్రత, రిజర్వేషన్ హక్కులు దెబ్బతింటాయని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ ప్రజల మనోభావాలను అనుసరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఈ మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమం నాకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో మహిళలకు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శులు వి రామరాజు దామా అంకయ్య జిల్లా సహాయ కార్యదర్శులు నంది పోగు రమణయ్య, యమాల మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాలకొండయ్య సిరాజ్, షాన్వాజ్, వినోదమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్, నెల్లూరు రూరల్ సిపిఐ సహాయకార్యదర్శిఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలా మోహన్ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గ బాబు, ఉపాధ్యక్షులు కామేశ్వరరావు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయకుమార్, కళ్ళు సీనయ్య, మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు వనజ సోఫియా లతోపాటు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మహిళా సంఘం ఏఐటీయూసీ రైతు సంఘం నాయకులతోపాటు కోవూరు నెల్లూరు రూరల్ సర్వేపల్లి కావలి తదితర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భారత్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అనుబంధ సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మురగళ్లలో జనసేన విద్యా బాట

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మురగళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుకుంటున్న కసుపూరు పల్లి గ్రామానికి చెందిన 20 మంది విద్యార్థులు బస్సు సౌకర్యం లేక పాఠశాలకు రాకపోకలకు ఇబ్బందికి గురవుతున్నారు విద్యార్థుల ఇబ్బందిని గుర్తించిన మురగళ్ళ గ్రామ జనసేన సీనియర్ నాయకులు తోడేటి వెంకటేశ్వర్లు ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ తెలియజేడం జరిగినది విద్యార్థుల ఇబ్బందిని తెలుసుకున్న చదలవాడ హరీష్ కుమార్ మురగళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచల రెడ్డి ఫోను చేసి పిల్లల ఇబ్బందికి కారణాలు తెలుసుకొని విద్యార్థులు పాఠశాలకు దూరం కాకుండా జనసేన విద్యాబాట నూతన కార్యక్రమం తో పిల్లలకు సొంత ఖర్చులతో ఆటో సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చదలవాడ హరీష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎవరికి ఎప్పుడు కష్టం వచ్చిన జనసేన పార్టీ మంచిమనసుతో ప్రజల కష్టాలను తీరుస్తుందని కొనియాడారు. ఆటో సదుపాయం కల్పించడం తో పిల్లలు సంతోషం తో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ సీనియర్ నాయకులు గడ్డం వంశీకృష్ణ,ఎ.ఎస్ పేట మండల అధ్యక్షులు అక్బర్ భాష,పల్లవులు శ్రీహరి,కాకి నాగేంద్ర,శ్రీనివాసులు,కొండా సాయి,కోటయ్య,ఉప్పు శ్రీనివాసులు, భానుచంద్ర,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రణీత్ మానవత్వం -శ్రమజీవికి దక్కిన భరోసా

విశాలాంధ్ర-ఆత్మకూరు : గత యాభై సంవత్సరాలుగా రిక్షాతోనే జీవనం సాగిస్తున్న ఆత్మకూర్ టౌన్ 18వ వార్డు నజీర్ జీవితం నేడు అందరి మనసులను కదిలిస్తోంది. చిన్నచిన్న సరుకుల వస్తువుల నుంచి సిమెంట్ బస్తాల వరకూ మోసుకుంటూ అదే రిక్షాను నెట్టుకుంటూ కుటుంబాన్ని పోషించిన ఆయనకు ప్రస్తుతం 70 ఏళ్లకు పైబడి వయసు ఉంది. ఇటీవల హెర్నియా ఆపరేషన్ జరగడంతో ఇక రిక్షాను తొక్కే శక్తి కోల్పోయి, ప్రస్తుతం రిక్షాను లాక్కొని నడుచుకునే స్థితిలో ఉన్నారు. శరీరం సహకరించని ఈ దశలో అదే రిక్షా ఆయన కుటుంబానికి ఏకైక జీవనాధారం ఈ పరిస్థితిని తెలుసుకుని స్పందించిన డాక్టర్ విజయం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ చౌదరి నజీర్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే, ఈ కుటుంబానికి ప్రతినెల ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని తెలిపారు. అవసరంలో ఉన్నవారికి భరోసాగా నిలవడమే డాక్టర్ ప్రణీత్ సేవా దృక్పథం. ఈ సహాయం నజీర్ కుటుంబానికి సరుకులతో పాటు ధైర్యం, ఆశను ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోడేటి అశోక్, షాపుద్దీన్, రహీం పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - పొదలకూరు: మరణం మనిషికే కానీ.. స్నేహానికి కాదు అని నిరూపించారు ఆ స్నేహితులు.. పట్టణంలోని తొగట వీధికు చెందిన తమ ప్రాణ స్నేహితుడు మేకా సచిన్ అవినాష్ (27 సం) ఇటీవల అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే.. కాగా నేడు అతని జన్మదినం సందర్భంగా అతనిని స్మరించుకుంటూ పంచాయతీ బస్టాండ్లో సుమారు 250 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సచిన్ అవినాష్ భౌతికంగా మా మధ్య లేకపోయినా.. అతను, అతని జ్ఞాపకాలు మా మనసులో ఎప్పటికి సజీవంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సన్నీ, సాగర్, మహేష్, అశోక్, మధుర క్యాటరింగ్ శివ, స్నేహితులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం : ఈ శిక్షణ కార్యక్రమంలో లింగసముద్రం మండల పరిధిలోని అందరూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హాజరైనారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగు 21వ తేదీ బూత్ యాక్టివిటీ లో భాగంగా అందరూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా పల్స్ పోలియో బూత్ ఏర్పాటుచేసిన ప్రదేశంలో ఉండవలసినదిగా ఆదేశించడం అయినది. అదేవిధంగా మొదటి రోజు 95% పిల్లలకి పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు రెండు చుక్కలు ఇవ్వవలసినదిగా తెలియజేయడమైనది. లింగసముద్రం మండల పరిధిలో 31బూతులు ద్వారా మరియు ఒక మొబైల్ బూతు ద్వారా మరియు ఒక ట్రాన్సిట్ బూతు ద్వారా మొత్తం 3014మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు మూడు రూట్స్ ద్వారా పోలియో చుక్కలు వేయుటకు అన్ని ఏర్పాట్లు చేయటం జరిగినది. తల్లిదండ్రులందరూ తమ పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరములలోపు పిల్లలందరికీ 21వ తేదీ పల్స్ పోలియో చుక్కలు తమ సమీప పల్స్ పోలియో కేంద్రమునకు తీసుకుని వచ్చి పోలియో చుక్కలు ఇప్పించవలసిందిగా లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, సిహెచ్ఓ శ్రీనివాసులు విజ్ఞప్తి చేసినారు.

నెల్లూరుజిల్లాలో సైదాపురం,రాపూరు,కలువాయి కొనసాగించాలి:జేఏసి

విశాలాంధ్ర :-రాపూరు : తిరుపతివద్దు నెల్లూరుజిల్లా లోనే సైదాపురంను కొనసాగించాలంటూ లేదా గూడూరును జిల్లా చేయ్యాలని జె ఏ సి నాయకులు డిమాండ్ చెసారు. సైదాపురం మండలం ను నెల్లూరు జిల్లా లో కొనసాగించా లంటు తిరుపతి జిల్లాలోకి కలపొ ద్దు అంటూ జె ఏ సి చేపట్టిన రిలే దీక్షలు గురువారం కు మూడో రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుధాకర్ రమణయ్య, జనసేన పార్టీ మండలం నాయకు లు చింతలపల్లి రవీంద్రనాథ్ , షేక్ షరీఫ్ లు మద్దతు యిచ్చారు. ఈ సందర్భంగా వారికి జె ఏ సి కన్వీనర్ డి పి పోలయ్య నెల్లూరు జిల్లాలో సైదాపురం మండలం కొనసాగించా లంటూ జరుగుతున్న పోరుకు మద్ద తు ఇవ్వడం జె ఏ సి స్వాగతం పలి కారు. సైదాపురం ను నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని జెఏసిగా చేపడుతున్న రిలే దీక్షలను ఉద్దేశిం చి జనసేన మండలం నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్ మాట్లా డుతూ సామాన్య ప్రజలు కర్షకులు కార్మికులు వికలాంగులు తిరుపతి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 160 కిలో మీటర్ల దూరం లో వుంటుంది కాబట్టి 40 కిలోమీటర్ల దూరం లో నెల్లూరు జిల్లా కేంద్రం ఉంటె తిరుప తి జిల్లా లో కలపటం ప్రజలను ఇబ్బందుల్లో నెట్టేయడమేనని ప్రభుత్వం పునరాలోచన చేసి మూడు మండలాలు సైదాపురం రాపూరు కలువాయి మండలాలు నెల్లూరు జిల్లా లో ఉంచుతున్నట్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా ఉపా ధ్యక్షులు తుమ్మా రవి మాట్లాడు తూ ప్రజలకు నెల్లూరు జిల్లా కేంద్రా నికి దగ్గర గా ఉన్న సైదాపురం, కలువాయి, రాపూరు లో ఎందుకు కొనసాగించకూడదో ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. మంత్రుల కమిటీ తీసుకున్న జిల్లా మండలాల విభజనకు అనాలో చిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని మూడు మండలాలను నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జె ఏ సి అధ్యక్షులు డి పి పోలయ్య మాట్లా డుతూ సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను నెల్లూరులో కొనసాగింపు కోసం శుక్రవారం సైదా పురం మండలం బంద్ కు పిలుపు నిచ్చామన్నారు. ఈ మూడు మండలాలను నెల్లూరు జిల్లా లో కొనసాగించలేని పరిస్థితుల్లో గూడూరును జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జె ఏ సి కో కన్వీనర్ ఎన్ గంగాధర్, షేక్ షఫీ హరన్, పూలే టీచర్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి వి రత్నం, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం సోమయ్య, భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రమణయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండల స్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర కందుకూరు : కందుకూరు పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ లో గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు కందుకూరు ఎం.ఈ.ఓ-1 నాగకుమార్ శర్మ ఎం.ఈ.ఓ-2 సుబ్బారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి రిబ్బన్ కట్ చేసి ఈ ప్రదర్శనను అధికారికంగా ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 30 వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. విభాగాలు: మొత్తం ఏడు అంశాలలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.s ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ నెల 20వ తేదీన నెల్లూరులో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విట్స్‌లో అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

విశాలాంధ్ర-కావలి: స్థానిక విట్స్ కళాశాలలో "కంప్యూటింగ్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్ ఇంజనీరింగ్" (ఐ సి సి ఏ ఆర్ ఇ -2026) అనే అంశంపై జరగనున్న రెండవ అంతర్జాతీయ సదస్సు యొక్క బ్రోచర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కాన్ఫరెన్స్ ఛైర్, కన్వీనర్లు మరియు కో-కన్వీనర్ల సమక్షంలో నిర్వహించబడింది. ఈ అంతర్జాతీయ సదస్సు మార్చి 7, 2026న హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించనున్నట్లు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ దొడ్డ సృజన చంద్ర రెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ మరియు ఐ ఓ టీ విభాగాలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని ప్రొఫెసర్ ఈశ్వరయ్య తెలిపారు. కళాశాల ఛైర్మన్ మరియు చీఫ్ పేట్రన్ శ్రీ డి. విద్యాధర కుమార్ రెడ్డి, పేట్రన్లు డాక్టర్ డి. ప్రత్యూష రెడ్డి మరియు డాక్టర్ డి.లిఖిత్ రెడ్డి నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ మరియు కాన్ఫరెన్స్ ఛైర్ డాక్టర్ వి. అనిల్ కుమార్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు రోబోటిక్స్ వంటి అత్యాధునిక అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరుగుతాయని కన్వీనర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.వి. సునీల్ కుమార్, డాక్టర్ ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ వంశీ మోహన్, హెచ్.ఓ.డిలు డాక్టర్ డి. సృజన్ చంద్ర రెడ్డి, ప్రొఫెసర్ పి. ఈశ్వరయ్య, డాక్టర్ ఎ. మహేశ్వర రెడ్డి మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి....

(మొదటి పేజీ తరువాయి) అందజేశారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి అనువైన 5.70 ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆమె మంత్రికి వివరించారు. ?ఇందుకూరు పేట మండల కేంద్రం అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలను కలిగి ఉండటమే కాకుండా, ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో క్రీడాభిలాషులైన యువతను . ఈ ప్రాంతంలో ప్రతిభావంతులైన యువకులు ఉన్నప్పటికీ, వారికి సరైన క్రీడా మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ మరియు తీరప్రాంత యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనడానికి మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఇక్కడ 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ తో పాటు బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ తదితర క్రీడల కోసం ప్రత్యేక కోర్టులు మరియు ఆటస్థలాలతో కూడిన ఒక సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 4కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర ప్రణాళిక మంత్రి రాంప్రసాద్ రెడ్డికి అందజేశారు. తన ప్రతిపాదనను పరిశీలించి, గ్రామీణ, తీరప్రాంత యువతలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి వారిలోని ప్రతిభను వెలికితీయడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకూరుపేట ఎం.కె.ఆర్. హైస్కూల్ ఆవరణలో ఈ క్రీడా ప్రాంగణ నిర్మాణానికి 4 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి కోవూరు నియోజకవర్గ క్రీడాభివృద్ధి తోడ్పడాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో పాటు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు వున్నారు.

చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

విశాలాంధ్ర-కావలి: ప్రస్తుత సమాజంలో చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆవాజ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు ఈరోజు కావలి లోని వి. శివ రామయ్య సుబ్బయ్య భవన్ (సిపిఎం) నందు సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 26వ చరిత్ర గ్రంధ పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం ఒక మతం వల్ల ఒక కులం వల్ల ఒక వర్గం వల్ల రాలేదని కుల మతాలకు అతీతంగా జరిగిన పోరాటమే స్వతంత్ర సంఘం పోరాటమన్నారు. దేశం నుంచి బ్రిటిష్ వారిని తరిమే ఒకే ఒక లక్ష్యంతో జరిగిన పోరాటమన్నారు. ఆ సందర్భంలో బ్రిటిష్ వారిని ఎదిరించి నిలబడిన అల్లూరి సీతారామరాజుకి సహాయ సహకారాలు అందించిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా లు బ్రిటిష్ వారు చర్యలకు ఏమాత్రం లెక్కచేయలేదన్నారు. సయ్యద్ నసీర్ అహ్మద్ వివరాలు పొందుపరిచి రచించిన గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. టిడిపి మైనారిటీ నాయకులు కిర్మాని సప్దర్ హుస్సేన్ మాట్లాడుతుతూ చరిత్రను యువత తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యం మాలకొండా రెడ్డి, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణి

విశాలాంధ్ర-వరికుంటపాడు: దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగూరి పెద్ద వెంకటేశ్వర్లు చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు పండుగ ఆనందాన్ని అందరితో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చెప్పటినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగూరి నాగార్జున మాట్లాడుతూ, పండుగలు కేవలం వేడుకలకే కాకుండా సేవా భావనను కొనియాడారు, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికీ సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల గట్టా రవి,ఓంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, నక్క మాల్యాద్రి, ఆవులేటి సుబ్బయ్య, మాచునూరి చిన్న బ్రహ్మయ్య, పత్తి తిరుపాలు, కోల నాగార్జున తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని వియవంతం చేశారు. గ్రామంలోని మహిళలు ఈ సేవా కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రీ-క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి, నగరంలోని జీసస్ గ్రేస్ ప్రేయర్ హౌస్ నందు సంఘకాపరులు సభ్యులు ఆధ్వర్యంలో భక్తి విశ్వాసాల ప్రభోదలతో భక్తి, ఆనందం, సామాజిక మైత్రి సమ్మేళనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థనా మందిరం ఆవరణ అంతా క్రిస్మస్ అలంకరణలతో మెరిసిపోగా%ళొ% ప్రతి ముఖంలో ఆనంద కాంతులు మెరిపించాయి. ఈ విశేష వేడుకలకు నగరంలోని ప్రముఖ క్రైస్తవ సంఘ నాయకులు, పలువురు పాస్టర్లు సంఘం పెద్దలు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభనిచ్చారు. బైబిల్ ఇన్ఫర్మేషన్ అండ్ రిసెర్చ్ సెంటర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు భక్తులను ఆధ్యాత్మిక లోకానికి తీసుకెళ్లాయి. వేడుకల ముగింపులో జీసస్ గ్రేస్ ప్రేయర్ హౌస్ నిర్వాహకులు నారాయణ అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

రాపూరులో ట్రాఫిక్ నియంత్రణలో ఎస్ఐ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఆర్టీసి బస్టాండ్ సేంటర్ మైన్ రోడ్డు, మరియు పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా దుకాణాదారు లు దుకాణం సామానులు రోడ్డు పైకి రావడంతో దుకాణం ముందు ఆక్ర మణలను తీయించి దుకాణదారులకు మీ హద్దు లోనె సరుకులు అమర్చు కోవాలని రోడ్డు పై వుంచి తే తగు చర్యలు తీసుకోంటామని వారికి హెచ్చరికలు చెసి,ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగ,ప్రతి రోజు వాహన తనిఖీలు, ట్రాఫిక్ కు అంత రాయం కలుగు కుండా పటిష్ట చర్య లు తీసుకొంటున్న ఎస్ఐ వేంకట్ రాజెష్.

ఆలయంలో బోరు ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర-ముత్తుకూరు: అనీకేపల్లి ఎస్సీ కాలనీ లో నీ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం పరిధిలో బోరు కావాలని వాసులు తెలియజేయడం జరిగిందని వారి కోరిక మేరకు త్వరలోనే మండల డెవలప్మెంట్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన బోర్ వేపించే ఏర్పాట్లు చేస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బోర్ వెయ్యడం వలన గుడికి వచ్చే భక్తులకి తాగడానికి నీరు కావచ్చు అదేవిధంగా ఆ గుడి సమీపంలో ఎక్కువ శాతం పిల్లలు ఆడుకునే ఆటస్థలం ఉన్నది అక్కడ తాగడానికి నీళ్లు కావాలంటే ఇబ్బంది పడుతున్నారు అనేటటువంటి విషయాన్ని కూడా చెప్పడం జరిగిందన్నారు. ముఖ్యంగా గుడికి సంబంధించి వాడకానికి నీళ్లు లేక ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి అని చెప్పి చెప్పడం జరిగింది. కాబట్టి ఈ విషయంలో త్వరితగతిన హ్యాండ్ బోర్ వేయించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సందూరి శ్రీహరి మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్, స్థానిక నాయకులు వెంకటేష్, శ్రీను ,దిలీప్, వెంకీ ,వినోద్, మణి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా పిడూరు గ్రామానికి చెందిన చింతల మణి, చిన్నమ్మ , కుమారుడు సుధీర్, మీనా దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పీఎం విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : ప్రధాన్ మంత్రి విశ్వ కర్మ పథకం కింద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన 21.64 లక్షల దరఖాస్తుల్లో కేవలం 2.22 లక్షల దరఖాస్తులు మాత్రమే నమోదు అయిన మాట వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్ సభలో గురువారం పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి పలు అంశాలపై ఆరా తీశారు. ఈ పథకం సాంప్రదాయ వర్తక కళాకారులు, చేతివృత్తుల వారికి ఎలాంటి మద్దతు ఇస్తుందో తెలియజేయా లన్నారు. దరఖాస్తుదారులకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలు, ఏపీ లో ఈ పథకం అమలు చేసినప్పటి నుండి నమోదైన వ్యక్తులకు కలిగిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లజే సమాధానం ఇచ్చారు. 18 సాంప్రదాయ వృత్తుల కళాకారులు, చేతివృత్తుల వారికి తమ చేతులతో, పనిముట్లతో పనిచేసే వారికి పూర్తి స్థాయి సమగ్ర మద్దతు అందించడానికి %ూవీ% విశ్వకర్మ పథకం 17.09.2023న ప్రారంభించబడిందన్నారు. చేతివృత్తులవారిని విశ్వకర్మలుగా గుర్తించడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, నైపుణ్యాల పెంపుదల, వారి సామర్థ్యం, ఉత్పాదకత, ఉత్పత్తులు సేవల నాణ్యతను మెరుగుపరచడానికి సంబంధిత అంశాల్లో తగిన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విశ్వకర్మల డిజిటల్ సాధికారతను ప్రోత్సహించడానికి డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు, బ్రాండ్ ప్రమోషన్, మార్కెటింగ్ వంటి వాటికి మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక 15.12.2025 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ కింద 21.67 లక్షల దరఖాస్తులు అందగా వాటిలో 2.23 లక్షల మంది లబ్ధిదారులు మూడు దశల ధృవీకరణ తర్వాత విజయవంతంగా నమోదు చేయబడ్డారనీ వివరించారు. అందులో 1,70,205 మందికి ట్రెనింగ్ ఇవ్వబడిందని చెప్పారు. 43,068 మందికి రుణాల మంజూరు, 66,738 మందికి పనిముట్లు అందజేసినట్లు వెల్లడించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకే పెరటి కోళ్ల పెంపకం

విశాలాంధ్ర-బిట్రగుంట : తిరుపతికి చెందిన అరుణా చలం శివసంస్థ మరియు జిల్లాగ్రామీణఅభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) వారి సౌజన్యంతో బోగోలు మండలంలోని పొదుపు మహిళల ఆర్థికస్వావలంబనమరియు పౌష్టికాహారం పంపిణీ కొరకు గురువారం గిరిప్రియా జాతికిచెందిన పెరటి కోళ్లను పంపిణీ చేయడంజరిగిందని బోగోలు మండలం వెలుగు ఏపిఎం బచ్చు నవీన్ తెలిపాడు. మేలు జాతికి చెందిన ఈ పెరటి కోళ్ళు 120 రోజుల నుండి 100 రోజులపాటు నిరంతరాయంగా గుడ్లు పెడతాయని, ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద బోగోలుమండలానికి 100 యూనిట్లను మంజూరు చేయడంజరిగిందన్నారు. ఒక్కో యూనిట్‌ఖరీదు 3300ఉంటుందని దానిలో మూడు పుంజులు 8పెట్టలు ఉంటాయన్నారు. పై కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు,గోచిపాతల సంజయ్,సుధీర్,బోగిరిప్రభాకర్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి, వెలుగు సీసీలు, వివోఏలు, పొదుపుమహిళలుతదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే 2కె25

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఫ్రెషర్స్ డే2కె25 ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఈకార్యక్రమాన్ని ప్రముఖయాంకర్ శ్రావణి నిర్వహణలో ప్రముఖ హీరోయిన్ మెహరీన్ మరియు డాన్స్ మాస్టర్ పండు పాల్గొని బీటెక్ విద్యార్థినీ విద్యార్థులను ఉల్లాసంగా, ఉత్సాహంగా, ప్రోత్సహించి ఆనందపరచారని తెలిపారు. హీరోయిన్ మెహరీన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ మీకు ఏ యాక్టివిటీ ఇష్టమో దానిమీద పూర్తిగాదృష్టి కేంద్రీకరించి ప్రావీ ణ్యము సంపాదించి అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే కొన్ని పాటలు డాన్సులతో విద్యార్థిని విద్యార్థులను ఉత్సాహపరిచారు. డాన్స్ మాస్టర్ పండు డాన్సర్ తో మరియు విద్యార్థిని విద్యార్థులతో కలిసి డ్యాన్సులు వేసి విద్యార్థిని విద్యార్థులను ఒత్తిడి నుండి బయటకు తీసుకొచ్చి ఫ్రెష్ అప్ చేసినట్లు మరియు వాళ్లను ఆనందింపజేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో ఉన్నటువంటి మానసిక ఒత్తిడి తొలగిపోయి నూతన ఉత్సాహంతో పరీక్షలకు తర్ఫీదు కావడానికి దోహదపడుతుందని తెలిపారు. పై కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

కాకానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: నెల్లూరు జిల్లా మహిళ విభాగం కార్యదర్శిగా తనను నియమించినందుకు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజితమ్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పొలం రాజు కుంట సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి, భర్త దువ్వూరు కోదండరామిరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసి పూల గుచ్చం, శాలువా కప్పి అభినందించారు. అలాగే వైసిపి పార్టీ అభివృద్ధికి తన వంతు మరింత కృషి చేస్తానని ఆమె తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలో ఈనెల 21తేదీ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ పిలుపునిచ్చారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డితో కలిసి పల్స్ పోలియో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలో పల్స్ పోలియో చుక్కలు వేయవలసిన ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలు 5128 మంది ఉన్నారని వైద్య సిబ్బంది అంగన్వాడీల సహకారంతో నూరు శాతంపోలియో చుక్కలపంపిణి కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. పై కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నవాబుపేట కాలనీలో గత సోమవారం నుండి జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం బాల్య వివాహలు, స్త్రీల చదువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ జరపడం జరిగింది. ఈ కార్యక్రమం పాల్గొన్నసిడిపిఓ జి. సునంద మాట్లాడుతూ బాల్య వివాహ వలన జరిగే అనర్థాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలతో కలసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా డిగ్రీకళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంత య్య మాట్లాడుతూ పిల్లలను చదివించడం వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లోఎన్ఎస్ఎస్ పిఓ డా.మక్టర్ వి. మల్లికార్జున, కె.మోహన్ రావు ఆర్.వసంతరావు వి.రమణరెడ్డి కె.సుమతి పి డి సుధీర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నెల్లూరులో ఎస్‌పిఐ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు :ఎంతోమంది యువత విశేషంగా రాణిస్తున్న బాడ్మింటన్ ఆటకు సంబంధించి తగిన శిక్షణ అందించేందుకు నెల్లూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను ఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.బ్యాడ్మింటన్ దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన క్రీడలలో ఒకటిగా అవతరించిందనీ, క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం రాణిస్తున్నారని చెప్పారు. భారతదేశంలో అత్యుత్తమ బ్యాడ్మింటన్ ఆటగాళ్ళలో గణనీయమైన సంఖ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచే ఉందని, ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం మరియు హైదరాబాద్ జిల్లాల నుంచి క్రీడాకారులు వచ్చారన్నారు. ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాల పిల్లలు రాణిస్తున్నారని, చాలామంది శిక్షణ, పోషక ఖర్చులకు సవాళ్లుఎదుర్కొంటున్నారు.బ్యాడ్మింటన్‌కు విస్తృత ప్రజాదరణ, ఆంధ్రప్రదేశ్‌లో తగిన మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఏ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పథకం కింద బ్యాడ్మింటన్‌ను ఒక విభాగంగా అందించలేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులో తగినంత మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ, బ్యాడ్మింటన్ విభాగంతో ఆంధ్రప్రదేశ్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రాలు లేవని స్పష్టం చేశారు. అందువల్ల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో చర్చించి, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, బ్యాడ్మింటన్ విభాగానికి అవసరమైన సౌకర్యాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి తగినచర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- నగరపాలక సంస్థ కమిషనర్ ఎమ్. శ్రీలక్ష్మి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పోలియో దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎమ్. శ్రీలక్ష్మి ప్రకటించారు.ఈ మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులతో కలిసి కార్యక్రమం గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు వయసు కలిగిన చిన్నారులందరికీ తప్పనిసరిగా ఆరోజు సమీప సచివాలయంలో పోలియోచుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారినిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐఒ ఉమామహేశ్వరి, డాక్టర్ జిజియా, డీపీఎంఓ డాక్టర్ సునీల్,డివిసిఓమల్లికార్జునరావు, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

శీనయ్య కుటుంబానికి ఆనం ఓదార్పు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ ప్రముఖులు నలిశెట్టి శ్రీనివాసులు ఆకస్మిక మృతి పట్ల మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. ఆనం రామనారాయణ రెడ్డి కుమారుడు ఆనం శుభకర్ రెడ్డి జె ఆర్ పేటలోని శ్రీనివాసులు నివాసం వద్ద పార్థివ దేహానికి పుష్పమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సంఘీభావంలో ఆనం శుభకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, బీజేపీ నాయకులు సుధాకర్ రెడ్డి,జనసేన నేత శ్రీధర్, ఇతర ప్రముఖులు ఉన్నారు.

కండలేరు జలాశయంను సందర్శించిన కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని కండలేరు జలాశయాన్ని గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఇంజనీర్ల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం పూర్తి సామర్థ్యం 68 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 60.3 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఇంజనీర్లు ఎమ్మెల్యేకు వివరించారు.తెలుగుగంగ ద్వారా గూడూరు, సూళ్లూరుపేట నియోజ కవర్గాల ప్రజలకు అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేసేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధి కారులకు సూచించారు. నీటి నిర్వ హణలో ఎలాంటి లోపాలు తలెత్త కుండా అప్రమత్తంగా వ్యవహరించా లని, రైతులు మరియు తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వెంకటగిరి నియోజక వర్గ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశించారు.

విశాలాంధ్రకు ద్విచక్ర వాహనాన్ని అందించిన డాక్టర్ అరిగెల కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి కుమారుడు బెంగళూరులో వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్ అరిగెల కార్తీక్ నెల్లూరు నగరంలో "విశాలాంధ్ర "దినపత్రిక పంపిణీ నిమిత్తం ఎలక్ట్రికల్ బైక్ ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ద్వారా విశాలాంధ్ర నెల్లూరు జిల్లా విలేఖరికె. దయాశంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా అరిగెల సాయి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి జిల్లాలో పార్టీని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందులో భాగంగా విశాలాంధ్ర దినపత్రికలు విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో పత్రిక పంపిణీ చేయుటకు చేస్తున్నకృషి లో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా విశాలాంధ్ర పత్రిక పంపిణీ కోసం ఎలక్ట్రికల్ బైక్ అందించడమే కాక ఆ బైక్ అవసరమైన చార్జింగ్ ని కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులోనే పెట్టుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారని. నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి గా అరిగెల సాయి విశాలాంధ్ర పత్రిక పంపిణీకి అందించిన సహకారాన్ని రాష్ట్రంలో మీ అన్ని జిల్లాలలో ఆదర్శంగా తీసుకొని విశాలాంధ్ర పత్రిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు నెల్లూరు జిల్లా ఇంచార్జ్ జంగాల అజయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గము నుండి ఆయన అరిగేలా సాయిని, వారి కుమారుడు డాక్టర్ అరిగెల కార్తీక్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శులు వి రామరాజు, దామ అంకయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, పలురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. తొలుత ఆ బైక్ ని జంగాలఅజయ్ కుమార్ డ్రైవ్ చేశారు

కలువాయిలో సంపూర్ణ బంద్

విశాలాంధ్ర-కలువాయి : నెల్లూరు జిల్లా కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నిరసనల్లో భాగంగా నేడు 20వ రోజు గురువారం కలువాయి మండలంలో సంపూర్ణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు మండల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. మండలంలోని అన్ని దుకాణాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, కూరగాయల అంగళ్లు, పండ్ల దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయి. కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వల్ల త్రాగునీటి, సాగునీటి సమస్యలు తీవ్రమవుతాయని, రవాణా సౌకర్యాల పరంగా కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దీక్ష ప్రాంగణం వద్ద రోడ్డు పై వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు.

ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - పొదలకూరు సర్వేపల్లి నియోజకవర్గంలో 39 ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి 13. 78 కోట్లు మంజూరు అయిన శుభ సందర్భంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.35 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, 3 బ్లాక్ హెల్త్ యూనిట్లు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి నిధులు ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.1,43 కోట్లు తాళ్లపూడి, ముత్తుకూరు, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రూ.1,50 కోట్లతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మనుబోలు మండలంలో బద్దెవోలు, గురువిందపూడి, జట్లకొండూరు, కాగితాలపూరు, వీరంపల్లి, వెంకన్నపాలెం, మనుబోలు -2, మనుబోలు -3 విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ2.52 కోట్లు ముత్తుకూరు మండలంలో ముత్తుకూరు-3, వల్లూరు, నేలటూరు, సర్వేపల్లి బిట్ -5, తాళ్లపూడి, బ్రహ్మదేవం -1, పంటపాళెం, కృష్ణపట్నం విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ. రూ.2.53 కోట్లు పొదలకూరు మండలంలో బత్తులపల్లి, దుగ్గుంట రాజుపాళెం, నేదురుపల్లి, మొగళ్లూరు, సూరాయపాళెం, పొదలకూరు -1, పొదలకూరు -3 విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ.1.98 కోట్లు తోటపల్లి గూడూరు మండలంలో పొట్లపూడి, వెంకన్నపాళెం, ఈదూరు, ఇస్కపాళెం, నరుకూరు, వరిగొండ బిట్ -2, చిన్నచెరుకూరు, కోడూరు -2, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ. 2.75 కోట్లు వెంకటాచలం మండలంలో నిడిగుంటపాళెం, చవటపాళెం, అనికేపల్లి -2, కంటేపల్లి, వెంకటాచలం హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ. 1 కోటి రూపాయలు మంజూరయ్యాయి.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. వలేటివారిపాలెం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం మండల స్థాయిలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపిక కాబడిన పాఠశాల ల జాబితా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆతిథ్య మిచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కి మండల విద్యాశాఖ అధికారులు పోల మాల్యాద్రి రెడ్డి, మల్లికార్జున లు ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల లో జరిగిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో పలువురు విద్యార్థులు తమ ప్రతిభ ను కనబరిచినారని వారు వెల్లడించారు. భవిష్యత్ భారత శాస్త్రవేత్తల ఆలోచనలకు వేదికగా సైన్స్ విజ్ఞాన ప్రదర్శన నిలిచిందని అన్నారు.ఈ సైన్స్ విజ్ఞాన ప్రదర్శన లో విద్యార్థులు రూపొందించిన వివిధ వర్కింగ్ మోడల్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: కావలి పురపాలక సంఘ కమీషనరు గారి చాంబర్ నందు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రములో భాగముగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధముపై అన్ని రకముల వ్యాపార సముదాయముల అసోసియేషన్ సభ్యులతో సమావేశము ఏర్పాటు చేసి తక్షణమే మీమీ వ్యాపార సముదాయములలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకూడదని తెలియజేయడమైనది. ఈ యొక్క కార్యక్రమము నకు యండి.బషీర్, శానిటరీ ఇన్స్ పెక్టరు వారు పాల్గొనడమైనది.